క్లుప్తంగా

బాణసంచా విక్రయాల్లో నిబంధనలు పాటించాలి



పిఠాపురంలో బాణసంచా దుకాణాల ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పిఠాపురం: దీపావళి పండగకు బాణసంచా విక్రయించే దుకాణదారులు కచ్చితంగా జాగ్రత్తలు, నిబంధనలు పాటించని తహసీల్దార్ త్రినాథరావు సూచించారు. పిఠాపురంలో బాణసంచా విక్రయించే దుకాణాలు ఏర్పాటు చేసే ప్రదేశాన్ని ఆయన గురువారం పరిశీలించారు. అక్కడ ఏ విధమైన రక్షణ చర్యలు తీసుకున్నారో పరిశీలించిన ఆయన దుకాణదారులకు పలు సూచనలు చేశారు. నిబంధనలు పాటించకుంటే షాపులకు లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. పిఠాపురంలో 23, చిత్రడలో ఒక దుఖాణానికి అనుమతి ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

గ్రావెల్ తవ్వకాల అడ్డగింత



వాలుతిమ్మాపురంలో గ్రావెల్ లారీని అడ్డుకున్న రాజు తదితరులు

పెద్దాపురం: మండలంలోని వాలుతిమ్మాపురంలో అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ లారీలను గురువారం గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు బచ్చల రాజు ఆధ్వర్యంలో గ్రామ యువత లారీలను అడ్డుకుని రెవెన్యూ, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. కొద్దిరోజుల నుంచి గ్రామాల మీదుగా వందల సంఖ్యల్లో లారీల ద్వారా అక్రమ గ్రావెల్ తరలిస్తున్నారన్నారు. గ్రావెల్ తరలింపు వెనుకు ఉన్న ముఠాపై చర్యలు తీసుకోవాలని రాజు కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

చలో విజయవాడ జయప్రదం చేయండి

పెద్దాపురం: సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 15న నిర్వహించే 'చలో విజయవాడ' జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కన్వీనర్ రాజశేఖర్ పిలుపునిచ్చారు. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం సీపీఎం ప్రజా రక్షణ భేరీ యాత్ర నిర్వహించారు. బీజేపీ అధికారంలోకి వస్తే గ్యాస్, పెట్రోల్ ధరలు తగ్గిస్తామని చెప్పి రెండు రెట్లు పెంచిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపడుతున్న ఉద్యమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. నీలపాల సూరిబాబు, సిరిపురపు శ్రీనివాస్, డి.క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేకాడుతున్న ముగ్గురి అరెస్టు

కొత్తపల్లి: పేకాట శిబిరంపై దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు స్థానిక పోలీసులు గురువారం తెలిపారు. వివరాల్లోకి వెళితే... మండలంలోని ఇసుకపల్లి శివారు మామిడి తోటలో పేకాడుతున్నారనే ముందస్తు సమాచారం మేరకు ఎస్సై స్వామి నాయుడు తన సిబ్బందితో దాడి చేశారు. పేకాడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి రూ.21,100, ఒక మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



సామర్లకోట 13వ వార్డులో లబ్ధిదారుల జాబితా బోర్డును ఆవిష్కరించిన చైర్‌పర్సన్ తదితరులు



పాత ఇసుకపల్లిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దొరబాబు



ఉప్పరగూడెంలో ప్రజలకు పార్టీ జెండాలను పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



దుర్గాడలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

సంక్షేమం జగన్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే పెండెం దొరబాబు
- గ్రామాల్లో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే..' ప్రారంభం

పిఠాపురం: పేదలకు మంచి జరగాలన్నా.. సంక్షేమం పేదలకు అందాలన్నా ఆంధ్రప్రదేశ్‌కు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. పిఠాపురం మండలం మాధవపురంలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం గ్రామంలో రూ.13 లక్షలతో నిర్మించిన డ్రైనేజీని ఎమ్మెల్యే దొరబాబు ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బుర్రా అనుబాబు, ఎంపీపీ కన్నాబత్తుల కామేశ్వరరావు, సర్పంచ్ బండి సుబ్బులు, పార్టీ అధ్యక్షుడు జవ్వాది నాయుడు, వులవల భూషణం తదితరులు పాల్గొన్నారు.



మాధవపురంలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లకు కిట్లు అందజేసిన ఎమ్మెల్యే పెండెం దొరబాబు

పేదల బతుకులు మారాలంటే జగనే కావాలి

పిఠాపురం: పేదల బతుకులు మారాలంటే ఆంధ్రప్రదేశ్‌కు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని జెడ్పీటీసీ వులవకాయల నాగ లోవరాజు అన్నారు. గొల్లప్రోలు మండలం దుర్గాడలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు అరిగెల రామయ్యదొర పార్టీ జెండాను ఆవిష్కరించారు. గ్రామ సచివాలయం-1లో మా నమ్మకం నువ్వే జగనన్న ఫ్లెక్సీని ఆత్మ చైర్మన్ కడిం శెట్టి భాస్కరరెడ్డి, ఎంపీటీసీ ఆకుల శ్రీను, పార్టీ నాయకులు వెలుగుల సత్యనారాయణ, పంపన సూర్యచంద్రరావు తదితరులు ఆవిష్కరించారు. గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు ప్రభుత్వ పథకాలు వివరించారు. కార్యక్రమంలో ఏపీజయనగరం సర్పంచ్ ముదునూరి కొండబాబురాజు, దంగేటి నాగేశ్వరరావు, ఎద్దు లోవరాజు, గుంద్ర సీతారాం, ఇంటి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

సామర్లకోట: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు మరింత చేరువ చేయడానికి ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ అన్నారు. గురువారం స్థానిక 13వ వార్డులోని సచివాలయంలో ఈ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారుల జాబితా బోర్డును ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి పొందిన వారి అభిప్రాయాలను సేకరించనున్నట్టు తెలిపారు. పథకాలు రాని వారుంటే గుర్తించి అర్హులైతే పథకాలు వర్తింపజేస్తామన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు మద్దాలి శ్రీను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్, కౌన్సిలర్లు నేతల హరిబాబు, వారా పాప, జేసీఎస్ కన్వీనర్ ఇరుసుమల్ల సాయి, కార్యక్రమ పరిశీలకులు సాయి శిరీష, సచివాలయ కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు. నవర గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ అచ్చిరాజు, గ్రామ సర్పంచ్ దమ్మాల లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యుడు కేశరపు ప్రభాకరరావు, మండల నోడల్ అధికారి కర్రి హరికృష్ణ సత్యారెడ్డి, గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి సచివాలయాల సిబ్బంది వలంటీర్లు పాల్గొన్నారు.

175 స్థానాల్లోనూ వైఎస్సార్ సీపీదే విజయం

కొత్తపల్లి: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోని 175 స్థానాల్లోనూ వైఎస్సార్ సీపీ విజయం సాధించడం తథ్యమని ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. మండలంలోని పాత ఇసుకపల్లిలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాంటే కార్యక్రమం నిర్వహించారు. గృహ సారథులకు, సచివాలయ కన్వీనర్‌లకు పార్టీ సమకూర్చిన కిట్లలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. సచివాలయంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా ప్రభుత్వంపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని పార్టీ నాయకులకు సూచించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలును చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే వర్మ ప్రభుత్వంపై బురదజల్లుతున్నారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఇల్లులేని 22 వేల మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామన్నారు. వీటిలో మొదటి విడతగా 13 వేల మందికి ఇల్లు నిర్మించుకునేందుకు రుణాలను మంజూరు చేసినట్టు తెలిపారు. గత ప్రభుత్వంలో ఏ ఒక్కరికైనా ఇంటి పట్టా ఇచ్చారా ? అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వాన్ని ఎదుర్కోలేక ప్రతిపక్షాలు ఏకమవుతున్నాయన్నారు. ఎంతమంది కలిసి వచ్చినా వైఎస్సార్ సీపీ విజయాన్ని ఆపలేరని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే దొరబాబును సర్పంచులు సన్నిబోయిన రిబ్కా, తమిలిశెట్టి సుబ్బిరెడ్డి, సచివాలయ కన్వీనర్ ఎరకం దివాకర్‌రెడ్డి తదితరులు శాలువా, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు ఆనాల సుదర్శన్, మండల కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావు, గుర్రాల మంగతాయారు, మండల సచివాలయాల కన్వీనర్ ఉమ్మిడి జాన్, ఎంపీడీఓ వెంకటనారాయణ, ఈఓపీఆర్డీ భాస్కరరావు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

కొత్తపల్లి: రాష్ట్రాభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యమని జెడ్పీటీసీ గుబ్బల తులసీకుమార్ అన్నారు. మండలంలోని ఇసుకపల్లి శివారు ఉప్పరగూడెంలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు ఆనాల సుదర్శన్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం రాత్రి పల్లెనిద్ర చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సన్నిబోయిన రిబ్కాఎలీషా, కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావు, సచివాలయ మండల కన్వీనర్ ఉమ్మిడి జాన్, నాయకులు గుర్రాల తాతారావు, అబ్బిరెడ్డి రాంబాబు, ఎరకం దివాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పాలన

- 'వై ఏపీ నీడ్స్ జగన్'లో దవులూరి

పెద్దాపురం: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. మండలంలోని దివిలి గ్రామంలో గురువారం 'వై ఏపీ నీడ్స్ జగన్' నిర్వహించారు. సర్పంచ్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దొరబాబు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల కాలంలో రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలే సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అదనంగా పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని అందించారన్నారు. నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రతీ ఒక్కరూ గుర్తించి రెండోసారి వైఎస్సార్ సీపీ విజయానికి నాంది పలకాలని ఆయన కోరారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న దొరబాబు

తొలుత పార్టీ జెండా, సంక్షేమం, అభివృద్ధి బోర్డును దొరబాబు ఆవిష్కరించారు. జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు, ఎంపీపీ పెంకే సత్యవతి, వైస్ ఎంపీపీ మిరియాల రాజా, పులిమేరు సొసైటీ అధ్యక్షుడు గోపు నారాయణమూర్తి, ఎంపీటీసీ గుండేపల్లి భద్రరావు, ఉప సర్పంచ్ విజ్జపురెడ్డి రమేష్, నరాలశెట్టి త్రినాథ్, తుమ్మల అచ్యుతరామయ్య, సుందరెడ్డి రాజు, ఎంపీటీసీ కుంచే బుచ్చిరాజు, నల్లల గోవిందు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు యిన కొండ వీర విష్ణు చక్రం, కుంచే అమరావతి, ఎంపీడీఓ బి.అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలి

- ఏడో అదనపు జిల్లా జడ్జి చంద్రమౌళీశ్వరి

పెద్దాపురం: లోక్ అదాలత్ సదస్సులను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏడో అదనపు జిల్లా జడ్జి జి.చంద్రమౌళీశ్వరి అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార చట్టం దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక కోర్టు అవరణలో నిర్వహించిన సదస్సుకు ఆమెతో పాటు, జూనియర్ సివిల్ జడ్జి బుల్లెమ్మలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బార్ అసోషియేషన్ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయాన్ని నిరుపేదలకు అందించేందుకు కృషి చేయడమే లోక్ అదాలత్ ధ్యేయం అన్నారు. ఏపీపీ ముమ్మన సోమరాజు, న్యాయవాదులు ప్రభూజీ, మడికి రాంబాబు, సకురు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల పరిష్కార వేదిక లోక్ అదాలత్

పిఠాపురం: కోర్టుల్లో ఏళ్ల తరబడి ఉన్న పెండింగ్ కేసుల పరిష్కార వేదిక లోక్ అదాలత్ అని 12వ అదనపు జిల్లా జడ్జి ఎ.వాసంతి అన్నారు. పిఠాపురం కోర్టుల సముదాయంలో గురువారం న్యాయ సేవా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి వాసంతి మాట్లాడుతూ పెండింగ్ కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ సరైన మార్గమన్నారు. బడుగు, బలహీన వర్గాల వారు, విభిన్న ప్రతిభావంతులు కోర్టుల ద్వారా ఉచిత న్యాయ సేవలు పొందవచ్చని తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి కె.మాధవి మాట్లాడుతు ఏదైనా సమస్య వచ్చినప్పుడు వెంటనే కోర్టులకు రాకుండా ముందుగా స్థానికంగా పరిష్కరించుకునే ప్రయత్నం చేయాలన్నారు. అత్యవస పరిస్థితుల్లో మాత్రమే కోర్టులకు రావాలని సూచించారు. అనంతరం న్యాయమూర్తులు పిఠాపురం పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేరుగు రాజారావు, జిల్లా కోర్టుల ఏపీపీఏకేవై రెడ్డి, ఏజీపీ నాగేశ్వరరావు, ఎస్ఎం ఆలీ, బీవీఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి చంద్రమౌళీశ్వరి



పిఠాపురంలో ర్యాలీ చేస్తున్న న్యాయమూర్తులు

ఘనంగా అన్నదానం

సామర్లకోట: స్థానిక 15వ వార్డు ప్రాత్లువీధిలో జరిగిన అన్నదానంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు గురువారం ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపును పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని రాష్ట్ర అయ్యరక కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఆవాల రాజేశ్వరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆవాల లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ నాయకులు భక్తులకు సేవలందించారు.



అన్నప్రసాదం స్వీకరిస్తున్న దొరబాబు తదితరులు

రైతులకు అందుబాటులో ఉండండి

- వీఏఏ, వీహెచ్ఏలకు రైతు శిక్షణ కేంద్రం పీడీ హరిబాబు ఆదేశం

పెద్దాపురం: గ్రామాల్లో వ్యవసాయ శాఖ వీఏఏ, వీహెచ్ఏలు రైతులకు అందుబాటులో ఉండి సేవలందించాలని స్థానిక రైతు శిక్షణ కేంద్రం పీడీ పి.హరిబాబు అన్నారు. పాండవుల మెట్ట వద్ద ఉన్న రైతు శిక్షణ కేంద్రంలో గురువారం డీఆర్‌సీ ఏడీఏ మాధవీలత అధ్యక్షతన మండలంలోని ఆయా గ్రామాల వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులకు ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. పీడీ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో రైతులకు వరి కోతలు, ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఆర్బీకే వద్ద ఏర్పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాల వివరాలు, వారికి అవసరమైన సలహాలు, సూచనలివ్వాల్సిన బాధ్యత వ్యవసాయ సహాయకులపై ఉందన్నారు. ఖరీఫ్‌లో ఆర్బీకేల వద్ద అందుబాటులో ఉన్న ఎరువులు, విత్తనాలు వంటి వాటిపై అవగాహన కల్పించి రైతులకు అందుబాటులో సేవలందించాలని అన్నారు. కార్యక్రమంలో ఏడీఏ దైవకుమార్, ఏఓలు సంజయ్ కుమార్, అమృత, గాయత్రి, పద్మజ, విజయలక్ష్మిలతో పాటు ఆయా గ్రామాల వీఏఏ, వీహెచ్ఏలు పాల్గొన్నారు.



శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న పీడీ హరిబాబు

వెలుగుల పండగకు వేళాయె

- దీపావళికి సిద్ధమైన బాణసంచా దుకాణాలు
- నియోజకవర్గంలో 54 షాపులకు అనుమతి



వేట్లపాలెంలో బాణసంచా తయారు చేస్తున్న కార్మికులు



పెద్దాపురం సుధా ఫ్యాక్టరీ సమీపంలో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలు

సామర్లకోట: వెలుగుల పండగ దీపావళి వచ్చేసింది. చీకట్లను పారదోలుతూ విజయానికి గుర్తుగా చేసుకునే పండగను మతాతీతంగా అంతా జరుపుకొంటారు. ఆదివారం చేసుకునే ఈ పండగకు పిల్లా పెద్దా అంతా సిద్ధమైపోయారు. మహిళలు మట్టి ప్రమిదలు సిద్ధం చేస్తుంటే, మగవారు, చిన్నారులు బాణసంచా కాల్పులకు ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటున్నారు. నియోజకవర్గ పరిధిలో పెద్దాపురం పట్టణంలో 22, రూరల్‌లో 8, సామర్లకోట పట్టణంలో 11, వేట్లపాలెంలో 11, పనసపాడులో ఒకటి, ఉండూరులో ఒకటి దుకాణాల్లో బాణసంచా విక్రయాలకు అధికారులు అనుమతి ఇచ్చారు. తాత్కాలిక లైసెన్సుదారులు రూ.రెండు లక్షల నుంచి రూ.3 లక్షల వరకు పెట్టుబడి పెడతారు. బాణసంచా తయారీ దుకాణాలు వేట్లపాలెంలో 4, పెద్దాపురంలో మూడు ఉన్నాయి. అగ్నిమాపక, రెవెన్యూ, పోలీసు అధికారుల సంయుక్తంగా పర్యవేక్షించి తాత్కాలిక విక్రయాలకు లైసెన్సులు మంజూరు చేసి శుక్ర, శని, ఆదివారాల్లో విక్రయాలకు అనుమతులు ఇచ్చారు.



సామర్లకోట మరం సెంటర్‌లో విక్రయానికి సిద్ధంగా ఉన్న ప్రమిదలు

ప్రమోదం పక్కనే ప్రమాదం!

పెద్దాపురం: దీపావళి అంటేనా ఆనందాల పండగ. ఒకరు చిచ్చుబుడ్డి వెలిగిస్తుంటే మరొకరు లక్ష్మీబాంబు కాలుస్తారు. ఆ పక్కనే మరొకరు భూచక్రం వెలిగిస్తారు. ఎవరి సందడి వారిది అన్నట్టు ఉంటుంది. ఈ ఆనందం మాటున పొంచి ఉన్న ప్రమాదాన్ని పెద్దలు గుర్తెరగాలి. దుకాణాల వద్ద సైతం వ్యాపారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

పాటించాల్సిన నియమాలు

- బాణాసంచా విక్రయించే వ్యాపారులు ముందుగా పోలీస్, రెవెన్యూ, అగ్నిప్రమాక, పంచాయతీ, వాణిజ్య, విద్యుత్ శాఖాధికారుల నుంచి అనుమతి పొందాలి.
- ఊరికి దూరంగా ఉండే ప్రాంతాల్లో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలి.
- విక్రయ ప్రాంతాల్లో తప్పనిసరిగా ఇసుక, నీరు, కార్బన్‌డైయాక్సైడ్ వాయువులను అందుబాటులో ఉంచుకోవాలి.
- దుకాణాల సమీపంలో పొగతాగడం నిషేధించే బోర్డులు ఏర్పాటు చేయాలి.

5. దుకాణాల మధ్య తగినంత దూరం ఉండాలి.

- విక్రయ కేంద్రాల వద్ద అగ్నిమాపక కేంద్రాల ఫోన్ నెంబర్లు ఉంచాలి.

తీసుకోవలసిన జాగ్రత్తలు ఇవీ

- బాణసంచా కాల్చే పరిసరాల్లో గడ్డివాములు, పూరిళ్లకు అగ్గి రవ్వలు చెలరేగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- పెద్దల సమక్షంలోనే పిల్లలు టపాసులు కాల్చేలా చూసుకోవాలి.

నిబంధనలు పాటించాలి



ప్రతి బాణసంచా దుకాణం వద్ద నీటి డ్రమ్ములతో పాటు ఇసుక, అగ్నిమాపక యంత్రాలు ఏర్పాటు చేసుకోవాలి. వాటి వినియోగంపై అవగాహన కల్పించాం. బాణసంచా దుకాణాల వద్ద పొగతాగడం నిషేధించాల్సిన బాధ్యత యజమానులపై ఉంది. పట్టణ, మండల పరిధిలో దుకాణాలను తరుచూ తనిఖీ చేస్తున్నాం.

– కె.దుర్గాప్రసాద్, సీఐ, సామర్లకోట

అనుమతి లేకుండా విక్రయిస్తే చర్యలు



మండల పరిధిలో నిర్దేశించిన ప్రదేశాలల్లో, అనుమతులు ఉన్నవారు మాత్రమే బాణసంచా విక్రయించాలి. సామర్లకోటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోను, వేట్లపాలెంలో కెనాల్ రోడ్డులోను విక్రయాలకు అనుమతులు ఇచ్చాం. ఈ మేరకు సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు ప్రత్యేక నిఘా పెట్టారు. పిల్లలు బాణా సంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటించాలి.

– ఎస్ఎల్ఎన్ కుమారి, తహసీల్దార్, సామర్లకోట

అప్రమత్తంగా వ్యవహరించాలి



బాణాసంచా విషయంలో ఏ చిన్న ప్రమాదం జరిగినా అప్రమత్తంతా వ్యవహరించాలి. అందుబాటులో ఉన్న వనరులతో ప్రమాదాన్ని నివారించేందుకు ప్రయత్నించాలి. వెంటనే అగ్ని ప్రమాద కేంద్రానికి లేదా పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి.

– శ్రీహరి జగన్నాథం, అగ్నిమాపకాధికారి, పెద్దాపురం

అనుమతులు తప్పనిసరి



బాణసంచా విక్రయించే వ్యాపారులు ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎక్కడైనా అనుమతులు లేకుండా టపాకాయలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే చర్యలు తప్పవు.

– వి.జితేంద్ర, తహసీల్దార్, పెద్దాపురం

సమాజ నిర్మాణానికి జర్నలిస్టులు కృషి చేయాలి

- రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి
- సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

సామర్లకోట: మంచి సమాజ నిర్మాణం కోసం జర్నలిస్టులు కృషి చేయాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. విలేకర్లకు మూడు సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలని సీఎం జగన్ నిర్ణయం తీసుకోవడంతో గురువారం స్థానిక దొరబాబు క్యాంప్ కార్యాలయం వద్ద సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం దొరబాబును సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దవులూరి మాట్లాడుతూ విలేకర్లకు ఇళ్ల స్థలాలు ఇస్తానని ఇచ్చిన మాటకు సీఎం కట్టుబడి ఉన్నారని, అటువంటి వ్యక్తిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. జీఓ వచ్చిన వెంటనే స్థల సేకరణ చేసి వేగంగా స్థలాలు ఇచ్చే ఏర్పాటు చేస్తానని దొరబాబు హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలోని ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా విలేకర్లు జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు అధిక సంఖ్యలో విలేకర్లు పాల్గొన్నారు.



సీఎం జగన్ చిత్రపటానికి విలేకర్ల ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేస్తున్న దవులూరి దొరబాబు

బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయాలి

బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ): బాల్య వివాహ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏపీ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సభ్యురాలు టి.ఆదిలక్ష్మి అన్నారు. కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ మందిరంలో గురువారం డివిజన్‌లో ఉన్న మండల స్థాయి బాల్యవివాహ నిర్మూలన అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. బాలల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గ్రామ, మండల స్థాయిలో బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు సమన్వయంతోనే బాల్య వివాహాలు అడ్డుకట్టవేయగలమన్నారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి సీహెచ్ వెంకటరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలక్ష్మి